# మోసం గెలిచింది

ఓగిరాల కృష్ణ

ఆ వేళ పండగలాంటిది. అంటే మరేం లేదు. ఆదివారం అన్నమాట. సెలవు దినం. ఆరురోజులు వరుసగా ఆఫీసులో కష్టించి పనిచేసినమీదట ఒకరోజు విశ్రాంతి అటవిడుపు. ఎడారి ప్రయాణీకుడి పాలిటి ఒయాసిస్ లాటిది. మరి పండగ గాక ఏమిటి? సంక్రాంతి పండుగ. కానీ దసరా వేసుకోండి.

దినితాలూకు సుఖము, ఆనందము, అనుభవించడను నేది ఆ వేళ ఉదయం ఎనిమిదింటిదాకా నిద్రమంచంమీద పడుకోవటంతో ప్రారంభం అవుతుంది. కానీ ఆ వేళ నేను లేచేసరికి తొమ్మిదిగంటలు కూడ అయింది (పాడు అలవాటే అనుకోండి.) వారానికి ఆరురోజులు కష్టించి పనిచేసిన ఉద్యోగిని ఆదివారం ఉదయం తొమ్మిదేమిటి, పధ్నాలుగు గంటలదాకా ముసుగు తీయకుండా పడుకున్నా సరే యింటోవాళ్ళు నిద్ర లేపగూడదనేది కనీసపు కోరిక. ఈ తొమ్మిది గంటలలోపల ఏ టెలిగ్రాముకో తప్ప— మామూలు పోసుకార్డు, ఎక్స్‌ప్రెస్ డెలివరీ, ఫోనూవంటి చిల్లర విషయాలకి నిద్రాభంగం కలిగించినట్లయితే, ఆ వేళ ఇంట్లోకి కూరలు, మధ్యాహ్నం పేదన్నా పత్రిక చూసుకొని వనితాలోకం శాఖలో వున్న వంటకాలు చేసుకోడానికి దినుసులు లేకుండా మానేస్తి, యింట్లోవాళ్ళని ఉసూరు మనిపించే టంత పొమరి నయినందుకు కొన్నాళ్ళ పాటయినా కొప్పడకండి బాబు. పెళ్లాం బిడ్డలూ చ్ఛక మూర్ఛపుంటాను.

నేను లేచేసరికి మా తమ్ముడు "అన్నయ్యా నీకోసం ఎవరో వచ్చారు ప్రొద్దున్న ఎనిమిదింటికి—" అన్నాడు. (మా తమ్ముడికి మొన్న మార్చిలో బి. యస్ సి. పోయిందగ్గరనుంచి కోణా తెల్లారకట్టే లేచికూర్చోటం అలవాటయింది. విధవ అల్పనిద్ర, వీడూనూ!)

"ఎవర్రా వచ్చింది?" అన్నాను కొంత ఆత్రుతతో.

"ఏమో? ఎర్రగా పొడుగా ఉన్నాడు సిల్కు పంచె, లాల్చీ వేసుకుని."

"ఏమి తెలివితేటల్రా? వచ్చినవాడి పేరు కనుక్కో లేవూ?"

"అదికాదు, నేను చదువుకుంటున్నాను. 'మా అన్నయ్య నిద్ర పోతున్నా' డని చెప్పేను. సరేలెండి మళ్లొస్తాను, అని వెళ్ళి పోయాడు."

"ఓరి యూస్ లెస్ ఫెలో, ఆదివారం నా కోసం ఫ్రెండ్స్ వస్తారని ఎరుగుదువు గదా. కూర్చోండి అని చెప్పడం పోయింది, పేరు గూడా కనుక్కోకుండా ఏం చదువురా నువ్వు. అందుకే బి. యస్ సి...." అని కేక లేశాను.

"పోనీ రామమోహన్ రావా, ఏకాంబరం గారా, రామచంద్రరావా, శ్రీరామమూర్తి గారా, జగన్మోహన్ రావా?" అని ఉండబట్టలేక అడిగేను, పోల్చుకోగల దేమోనని.

"అదెవ్వరూ కాదన్నయ్యా," అని నసిగేను అక్కడనుంచి కదులుతూ.

నాకు కోపం ముంచుకొచ్చింది. లేకపోతే ఏమిటి? ఇంటికెవరొనా వస్తే పేరుకనుక్కోవద్దూ. ఆదివారం అంటే పదిమంది మిత్రులమూ కలసి మ్యాట్నీకి వెళ్లడం, లేక పేకాట లాడటం యిత్యాది లెన్నో ఉంటాయి. అందుకనే ఆదివారం మిత్రులు వస్తారని దాదాపు తొమ్మిది గంటల దాకా యింటినుంచి కదలను. జీతం రాళ్ళు యింకో నాలుగు ఎక్కువొస్తాయని యీ మధ్యనే డిపార్టుమెంట్ ఛేంజ్ చేశాను గాని పూర్వాశ్రమంలో కాలేజీ అధ్యాపకత్వం నాలుగేళ్ళు వెలగబెట్టేను. అప్పుడు ఏర్పడ్డ సజాతీయ స్నేహితులే యిప్పటికీ ఆదివారం వచ్చిందంటే సాధారణంగా మా యింటికొస్తుంటారు. అటువంటప్పుడు వచ్చిన వాణ్ణి కూర్చోమనకుండా, పేరైనా కనుక్కోకుండా పంపెయ్యటమేమిటి? మర్యాదేనా అంట! మా తమ్ముడు చేసిన యీ పనికి ఒక్కంతి తిరస్కారం చేసినందుకు అప్పుడే పావుగంట అయిపోయింది.

గబగబా కాలకృత్యాలు పూర్తిచేసుకుని సుబ్రావ్ హోటలులో ఇడ్లీ ఎక్కువైపోతుందో సన్‌డ్రస్ చేసుకుని హైకోర్టుమీదికి వెళ్లాను. నేను వెళ్ళేటప్పటికి, ఖర్మగతి ఒక్క స్నేహితుడూ కనిపించలేదా హోటలు ముందు, ఒంటిగా వెళ్ళి కాఫీ గట్టా ముచ్చటించి, పేపరుకొని ఒంక చేసుకుని, అటునుంచి మార్కెట్ కెళ్ళి కూరలు ఒకవారానికి పట్టించి నెమ్మదిగా యిల్లు చేరుకున్నాను ఆ వేళ్టికి మ్యాట్నీకి వెళ్ళేందుకు తోడు లేకపోయిన కారణంగా.

ఇంటికొచ్చి కూరల సంచీ దించుతోంటే "అన్నయ్యా ఆ ప్రొద్దున్నొచ్చినాయనే మళ్ళా యిందాక వచ్చాడు నువ్వు బజారు కెళ్ళిన ఓ పదినిమిషాలకి - యీ సారి పేరు కనుక్కున్నానులే. వీరయ్యట." అని చెప్పేడు.

"వీరయ్యొచ్చాడా?" అని నేనడిగేను వాడ్నోకమూల ఆ విషయం చెపుతున్నా.

"అవును వీరయ్యే, ఒక అయిదునిముషాలు నీకోసం చూశాడు. చూసి 'ఓ అరగంటలో మళ్ళొస్తాను, మీ అన్నయ్యొస్తే ఉండమనండి, నాకొక్క పనుంది" అని చెప్పి వెళ్లేడు" అన్నాడు తమ్ముడు.

వీరయ్యొచ్చాడ్రా? చచ్చాం! ఇవాళెందుకొచ్చేడు వీడు? వచ్చినా ఏంపనిమీద వచ్చుంటాడు? ఇంకేం, ఆదివారం ఓచ్చు పెట్టేడన్నమాటే. కనీసం చిక్కులైనా పెడాడు. ఈ తప్పుణానికి నన్ను రెండు సార్లు యిరుకున బెట్టేడు వెనకోసారి. ఎందుకొచ్చేడబ్బా? నాకు యిదివరలో యివ్వాల్సిన యీ బైరూపాయల బాకీ తీర్చేద్దామని డబ్బు పట్టుకొచ్చి ఉంటాడా? అబ్బే! ఛీ! అలాంటి సదుద్దేశాలు వాడికి పుట్టి చేపుట్టవు. అసలు తలవు. ఒకసారి అవైరూపాయలు తీసుకుని వచ్చేచెడి రెండేళ్ళయిన తిరువాత "ఒరే రఘూ ఏమనుకోకు నా పరిసితి యిప్పుడు నీకుడబ్బు సర్దుబాటు చేసే స్థితిలో లేదు. యీ రిస్టువాచీతీసుకో" అని యిచ్చి పోయాడు. ఎలా తీసుకోనూ? వీరయ్య నాకొను మేటుకొన్నాళ్ళు. తనాకీ స్నేహితుడు. అప్పటికేం తట్టిందో ఇప్పటికీ నాకు బాగా జ్ఞాపకం లేదు. తీసుకున్నాను. మరునాడు పదిమందిలోకి వెళ్ళి "రఘురాం, వందరూపాయలు చేసే నా రిస్టువాచీని అరవై రూపాయలకు బిగబెట్టుకున్నాడు" అన్నాట్ట.




## నారసింహ లేహ్యము

బంగారుతో చేరినది. మేహము, క్షయ, విస్ఫోటకవగైరా హరించి బలము రక్తవృద్ధికల్గించును. 20 తు డబ్బి రు. 3-4-0. పోస్టేజిరు. 1-1-0

పి. ఏ. ఏ. అండ్ కంపెనీ ఆయుర్వేద సమాజం. పెరిడేపి (PO) నెల్లూరుజిల్లా.

నా తలప్రాణం తోకకొచ్చింది అది అబద్ధమని చెప్పడానికి ఇప్పుడెందుకొచ్చినట్టు ? ఏమీ పాలుపోలేదు, అన్నట్లు మర్చిపోయాను మా వీరయ్య సంగతి మీకు చెప్పడం కాపీదే యీ కథంతా. అందుకని వీరయ్య విషయం ఉన్నదున్నట్లు చెప్పి ఊరుకుంటాను.


'వీరయ్య' అనేది బారసాల నాడు బియ్యంలో చెక్కబడ్డ పేరు. ఫ్యాషన్ కోసం వీరేశ్వరరావు అని తను పెద్దయ్యాక మలుచుకున్నాడు. మా మిత్రుల్లో కొందరు 'వ, బ, యోరభేదః' అన్న వ్యాకరణసూత్రం తెలియకుండా నైతే నేమి, లేక యిప్పుడున్న పేరెందుకు . వీరయ్యకి సరిపోయే సార్థక నామం. ఒకటి పెట్టి పెడదామనే సదుద్దేశంతో నైతే నేమి వీరేశ్వరరావుని బీరేశ్వరరావు చేశారు. ఉత్త బీరేశ్వరరావు గాదుట. నేతి బీరేశ్వరరావుట. అంటే నేతి బీరకాయలో నెయ్యి ఎంత ఉందో వీరయ్యలో అంత నిజాయితీ ఉంటుంది. నిద్దల్లో లేపి పలకరించినా నిజం చెప్పలేని వాడు. తన వాళ్లలో మోసం కలుపుకుని పెంచిన శరీరం అతనిది. చేసేది ఒక ఉద్యోగం కాదు. పత్రికలకి ఏజన్సీ ఉంది. లాటరీ టిక్కెట్లు అమ్ముతూంటాడు. మనిషి నెత్తిన టోపీ యిట్టే పెట్టేస్తాడు. తన స్వార్థం కోసం ఏపని చెయ్యడానికైనా సరే సిద్ధం. దానివల్ల తనతోటివాడు, బంధువైనా ఆప్తమిత్రుడైనా అన్యాయంగా నలిగిపోయినా సరే వెనుకాడేది లేదు. వీడికి నాకూ మిత్రులైన శంభుదాసు, వైకుంఠాలకి వీడి వ్యవహారం బాగా తెలిసొచ్చింది. వీరయ్య నడిచివెళ్తుంటేనే యివాళ ఎవడో వీడివల్ల క్షవరం అవుతాడనే లెఖ్ఖలో ఉంటుంది. సరే యివాళ నిక్షేపంలాంటి ఆదివారంపూట మాయింటి కొచ్చేడన్నమాట. ఈ మధ్య మేం కలుసుకుని చాలరోజులయింది. వీరయ్య యీ విధంగా కొత్త క్రింద గోతులు త్రవ్వుతూండబట్టే మా మిత్రబృందమంతా వీణ్ణి విసర్జించి చాల రోజులయింది,

ఇలా అనుకుంటూ వేచున్నాను, వీరయ్య మా వీధితలుపు తోసుకుని మాయింటికి మళ్లా వచ్చేడు.

"హల్లో వీరయ్యా కమాన్...ఏమిటోయ్ యీ మధ్య కనపడ్డం లేదు...కులాసాయేనా ఏమిటి విశేషాలు...దాఁ...ఈ కుర్చీలో కూర్చో...అఁ..." అన్నాను.

వీరయ్య కుర్చీలో కూర్చుంటూనే "అదేమిటిరా అలా అంటావు? యిరవై రోజులేగా అయింది, కలుసుకుని. పనున్నావోయ్. అయినా అసలు ఒకళ్లనొకళ్లు చూడకుండా మనమెలా ఉంటామేమిటి ?" అన్నాడు 'నే వస్తానే పోయేవాణ్ణి కాదురా నాయినా' అనే లెఖ్ఖలో.

నేనేమీ మాట్లాడలేదు. వీరయ్యే అందుకున్నాడు :



ధనుర్మాసపు ఢంకాధారి

—ఫొటో : ఎస్. గిరిధర్.]

"ఒరేయ్, రఘూ ! నీతో పనొచ్చిందిరా నిన్నిది మూడో సారి రావటం. నువ్వు లేవలేదనీ ఒకసారి. రోడ్డుమీదికెళ్ళేవని మరోసారి చెప్పేరు. చూడు మనస్సులోని ఆదుర్దా మనిషిని నిలవనివ్వదు సుమా. కాలికి బలపం కట్టుకుని తిరగాల్సి వచ్చింది."

మొదలెట్టేడు. 'ఆదుర్దా, అత్యవసరంగా యిప్పుడు...ప్రాణమీదికి,' అనే పదాలు వీడి నోట్లోంచి దిగుబడి అయేటట్లు మరొకడికి రావు. ఇంటికొచ్చి అలా అంటూన్న వాడిని ప్రశ్న వేయకుండా ఎలా ఊరుకునేది.

"ఏమొచ్చిందిప్పుడు ఆదుర్దాకి?" అని అన్నాను ఏదో తెచ్చిపెట్టాడు అనుకొని.

"మా ఆవిడ జనరల్ హాస్పిటల్లో నీళ్ళాడింది. మొగపిల్లాడు——".

"వెరిగుడ్, వెరిగుడ్, అదా కథ-తల్లీపిల్లా, సారీ పిల్లాడు క్షేమమేనా?" అన్నాను.

"అడిగేవూ! ఖర్మ! ఆ అదృష్టం అందరికీ ఉండొద్దూ, దానికి చాలా సీరియస్ గా ఉంది. ధనుర్వాతంట. ఈ జబ్బుకు వాడేటందుకు కావాల్సిన మందులు యిప్పుడు హాస్పిటల్లో లేవుట. బజారుకెళ్ళి మందులు కొనుక్కోవాలి. "అవి వాడితే వెంటనే తగ్గిపోతుంది. మరేం ప్రమాదం లేదుగానీ, ముందువెళ్ళి మందులు పట్టండి ఏం ఫరవా లేదు," అని నన్ను తొందరపెట్టింది లేడీ డాక్టరు ఇప్పుడు చేతిలో కానీ లేదు. నిన్ననే మా బావమరిది ఎంతో అవసరముండి వచ్చి అడిగితే చేతులో ఉన్న పదిరూపాయలు యిచ్చిపంపేను...ఇప్పుడు నీ దగ్గర ఓ ముప్ఫై రూపాయలుంటే యివ్వు—తలతాకట్టు పెట్టి అయినా నీకు ఆ డబ్బు తిరిగి రేపటిలోగా యిచ్చుకుంటాను. నువ్వలాగైనా నా ఆడదాని ప్రాణాలు కాపాడాలి. నన్నీ ఒక్కసారికీ నమ్ము," అని అతిదీనంగా ప్రాధేయపడాడు.

# ★ మోసం గెలిచింది ★

నేను ఆలోచనలో పడ్డాను. పైకిమాత్రం వెంటనే ఊ...అనిగాని ఆహా...అనిగాని అనలేదు. ఆలోచిస్తున్నాను. వాడిమీద నుంచి దృష్టిని ప్రక్కకు జరిపి, పెదిమలు తడుపుతున్నానుగానీ ఏ నిర్ణయమూ బయట పడలేదు.


ఈ వీరయ్య ఎప్పుడు అవసరమొచ్చినా యింత ఉద్ధృతంగానే మాట్లాడుతాడు. వీడికి పరిస్థితులు ఎప్పుడొచ్చినా యిలా ముంచుకునే వస్తాయి. అదివాడి ఖర్మం కాదు. ఇతరుల వాడి ఖర్మం. వాడిమాట కాదన్నామా అంటే మనం జాలి, దయ, దాక్షిణ్యంలేని రాతిగుండె వాళ్ళమని నిరూపణ చేసికోవటమే. వాడెందుకో డబ్బున్న వాళ్ళనిగాని పట్టడుట. వీడి తరహా నాకు క్రొత్తదిగాదు. నేనింతవరకు వీడిచేత మోస పోకుండా ఉండలేదు. ఏమిటి చెప్పడం వీడికి! కానీ వీడు చెప్పిన విషయం ఆలోచిస్తే—తన పెళ్లాం నీళ్లాడింది అని చెప్పే డంటే అసలు వీడికి పెళ్లియిందా అని ప్రశ్న వేసుకోవడంలో ఆశ్చర్యమేమీ లేదు. కాని వీడికి పెళ్లి అయిన విషయం నాకు తెలుసును. కనుక వీళ్ళావిడ కడుపుతోందా? కానీ కడుపుతోన్నా తొమ్మిదినెలలూ నిండేయా. నిండినా యివాళే నీళ్ళాడిందా? అందులోను ధనుర్వాతం రావడానికి ఆమేమీ రోగిష్టిమారిది కాదే అన్న ప్రశ్నలు విధిగా వేసుకోవలసి వచ్చింది. కాని వీడు చెప్పింది నిజమా, అబద్ధమా అని వీణ్ణి అడగదల్చుకోలేదు. ఇస్తే యిద్దాం, లేకపోతే మానాం అనే అనుకున్నాను. వీడు చెప్పినదంతా బూటకం. పచ్చి అబద్ధం. ఇంతాచేస్తే ఏమీ ఉండదక్కడ. కాకపోతే ఏ జలుబో చేసి ఆవిడ తీసుకుంటూండవచ్చు. అని అనుమానపడాను. నేనూహించిన దానికి విరుద్ధంగా, వీరయ్య తన జీవితంలో చెప్పిన సత్యం ఇదొక్కటే కావచ్చుననే శంక కూడా ఏర్పడకపోలేదు. ముప్పై రూపాయలు యివ్వటమనేది పెద్దలెఖలోనిది కాకపోయినా, వీరయ్యకి యివ్వవలసి వచ్చే టప్పటికి మనస్సు వెనుకాడుతోంది. ఇవ్వ దలుచుకోలేదు. ఇప్పటికి నాకు యాభై రూపాయలు బాకీ. అవి వీరయ్య తిరిగి యిస్తాడనే ఆశ నాకు ఉండడానికి వీలేదు. ఈ ముప్పై కూడా ఖాళీ. చూసూ చూస్తూ ముప్పది రూపాయలు (కష్టార్జితం) గంగ పాలు చెయ్యాలంటే మనసొప్పలేదు. వీడికి అప్పియ్యడమంటే లాటరీలో డబ్బుపెట్టి నట్లే. తొంభైతొమ్మిది కేసులు ఫేలవుతాయి. అయితే గియితే ఒక్కటి గిట్టుబాటవుతుంది. కొంపదీసి యిప్పుడు తీసికొన్న డబ్బే తిరిగి యిచ్చేస్తాడేమో చెప్పలేం. మరి ఎంతగానో నచ్చచెపుతున్నాడు మానవుడు. వీరయ్యా నువ్వు చెప్పినదంతా నిజమేనా అని అడిగి అతని ముఖంలో నెత్తురు చుక్క కూడా లేకుండా చేసి ఎంతమాటన్నావురా రఘూ! అని తిరిగి అనిపించుకునేకన్నా యీ ఒక్క ముప్పైరూపాయలలో మనం మేడలేమీ కట్టంలే అనుకుని డబ్బులిచ్చి పంపించడమే మంచిదనిపించింది. కాని ఒక ప్రాణాన్ని కాపాడేనే అనే సంతోషం నాకు దక్కనీడు వీడు.


ఈ ఆలోచనలో కొట్టుకుంటూ నేను చాలా జాగు చేశానేమో—వీరయ్యే అడ్డొచ్చి "ఏమిటి ఆలోచిస్తున్నావు? త్వరగా నన్ను పంపెయ్యవా" అన్నాడు. దాంతో వీరయ్యమీద నాకే మాత్రం సుహృద్భావం కలుగక పోయినా ఒకవేళ వీడు చెప్పింది నిజమే నేమోనన్న విషయం మళ్ళీ తట్టడంవల్ల ఆ యిల్లాలిబాధ కొంత ఊహించడం జరిగింది. "వస్తానుండు" అని చెప్పి లోపలికొచ్చేను. మా అమ్మగారిని పిలిచి యీ విషయం పూర్తిగా చెప్పేను, ముప్పైరూపాయలూ యివ్వమనేది వద్దనేది నిర్ణయించేసి చెప్పమని, ఆమెకి హృదయమంతా ఒక్కసారి కరిగిపోయి ఎక్కడలేని జాలి పొంగుకొచ్చి "అయ్యో, అయ్యో, అదేమిటిరా యింకా సంకోచిస్తున్నావా? ముందు ముప్పది రూపాయలు యిచ్చి పంపించు వెధవడబ్బు కట్టుకు పోతామా ఏమిటి! మన ప్రాణం ఒకటి యింకొకళ్ళ ప్రాణం ఒకటినా" అని కసిరికొట్టింది. వెంటనే నేను వీరయ్య యొక్క నిజాయితీ, యోగ్యతలు చెప్పేశాను, మరి యిప్పుడేం చెపుతావని ఆమెని ప్రశ్నిస్తూన్నట్లు. మా అమ్మగారు నిదానంగా యీ విషయం యొక్క ఉత్తరార్థాన్ని గురించి కొంతవరకు ఆలోచించడానికి ప్రయత్నించినా ఆమెకు వీరయ్య యొక్క సాహసం అంతుకాకుండా ఉంది. అతను యింత అబద్ధం ఆడుతాడనే విషయం ఆమె నమ్మలేదు.

"అలా అయితే అపాయం అతన్నే కొడుతుంది, యిచ్చేసెయ్ పైకం" అన్నది. కానీ పెద్దది ఆమెకెందుకు తోచిందో తోచింది, అనుకుని నేను యిచ్చేందుకే మొగ్గేను.

మనీపర్సులో ఉన్న మూడు పదులూ తీసి వేరే ఏవిధంగాను అనుమాన, సంకోచాలు లేకుండా అతని చేతిలో పెట్టి ముందు మీ ఆవిడ సంగతి చూడు" అని అతని అవసరానికి ఆదుకున్నాను. వేరే నేనేమీ మాట్లాడలేదు. వీరయ్య కొంతవరకు చిరునవ్వు తెచ్చిపెట్టుకుని, "వస్తా(నా)" అని గబగబా వెళ్లిపోయాడు.

వీరయ్య వెళ్లాక నేను తిరిగి ఆలోచనలో పడ్డాను. ఇంతవరకు ఇవాళ జరిగినంత తీవ్రమైన సంఘటన ఇదివరకెన్నడూ జరగకపోవడంవల్ల నాకు కొంత ఆశ్చర్యం వేసింది. ఈ ఆదివారంపూట, ప్రొద్దున్నే ఎవరి మొహం చూశానో ముప్పై రూపాయలు దండుగయ్యాయని బహుకొద్దిగా బాధపడాను. వీరయ్యకొచ్చిన కష్టం నేను కళ్లారా చూసి ఉంటే ఏవిధమైన బాధపడడానికి అవకాశం ఉండేదికాదు. పైగా తీసుకున్నడబ్బు రేపటిలోగా యిస్తానంటాడు. ఉత్తిది. అలాంటి మాట ఇంతవరకు నిలబెట్టలేదు. కనక, దాన్ని బట్టి ఆయినా వీడు చెప్పిందంతా ఉత్తి బూటకం అవడానికి సందేహంలేదు. ఈ ఆదివారం రోజు ఏమిటి నాకీ పితలాటకం అని విసుక్కున్నాను ఇలా ఆలోచిస్తూ కూర్చుంటే ఈ నిజానిజాల తర్జనభర్జనకి అంతుండదు. వీరయ్య పెళ్ళాం నీళ్ళాడే ఉంటుంది. అంతగా ఇదే అబద్ధమైతే ఇక జన్మజన్మాలకీ వీరయ్యకి కానీకూడా ఇవ్వకుండా వుంటాను. లేకపోతే ఎంత అవసరమైతేమాత్రం ఇలాంటి

ఒక పెప్స్‌ను చప్పరించి. నొప్పిని పోగొట్టడమే గొంతు నొప్పిని, రొమ్ము పడిశెమును, దగ్గు లేక జలుబును కలిగించే క్రిములను చంపునట్టి ద్రవ్యము అరిపే అందరి కనువకర ఆవిరుంను ఆస్వాదించండి. పెప్స్ తక్షణ శమనమును శీఘ్రనివారణను గలిగించును.

ఇందులో హానికర ఓషధులు లేవు పిల్లలకు సురక్షితంగా ఇవ్వవచ్చును.
రొమ్ము పడిశెములు, గొంతు నొప్పి, పడిశెము, అధిక కఫము జలుబులు, దగ్గులను త్వరితంగా నివారించును
మందుల వ్యాపారులందరివద్ద అమ్మబడుచున్నవి
సి. ఇ. ఫుల్‌ఫోర్డ్ (ఇండియా) ప్రైవేట్ లి.
FPY-55-TEL
...ల్ ఏజెంటు: దాదా & కో, 86 సైనప్పనాయకన్ వీధి మద్రాసు-8

అన్యతానికి పాల్పడతాడా వీడు? దాస్తే దాగుతుందా ఏమిటి? వాడి కొంత జాలిగుండె అందులో నేనూ వీరయ్యా కలిసి నాలుగు సంవత్సరాలు హైస్కూల్లో చదువుకున్నాం మా స్నేహం ఏరా అంటే ఏరా వరకు వచ్చింది. అలాంటివాడు 'నా ప్రాణంమీదికొచ్చిందిరా మహాప్రభో!' అంటుంటే కాదనలేకపోయాను. సరే అయిపోయిందేదో అయిపోయింది. నిజంగా వీరయ్యా భార్యగనక జబ్బుపడి వుండి నా డబ్బు ఆమె వైద్యనిమిత్తమై సద్వినియోగపడితే నాకంతకంటే కావలసిందిలేదు. లేదా సరేసరి, తిరువాతి ఏం జరుగుతుందో నే నెరుగుదును. దానికే సిద్ధపడతాను.

మధ్యాహ్నందాకా గడిచింది చాల చప్పగా. మామూలుగా ఆదివారం మధ్యాహ్నం, కాలక్షేపానికి పేకాటకొచ్చే శంభుదాసు, వసుంధం కూడా రాలేదు. వేరే ప్రోగ్రాములు లేకపోవటంవల్ల ఏదైనా నవలతీసి చదువుదామని బుద్ధిపుట్టింది. శరత్ శేష ప్రశ్న తీసి చదవటం మొదలుపెట్టేను మొదట్లో కొంచెం విసుగు కలిగించినా పోనపోను చాలా బాగుంది. కమల పాత్ర ఎంతో ఆకర్షించింది. ఒక్కొక్కటి సమయం మధ్యాహ్నం రెండు గంటలకి కూర్చున్నవాడిని సాయంత్రం ఆరుగంటలదాకా చదువుతూ వచ్చేను తిరువాతి కథ వచ్చే ఆదివారం చదువుదామని పుస్తకం మూసి లేవబోయాను. ఇంతలో వీధితలుపు ఎవరో తట్టేరు.

"ఎవరూ?" అంటూ నే తలుపు తీసి చూద్దునుగదా-వీరయ్య.

"ఏరా వీరయ్యా ఎలాఉంది మీ ఆవిడకి? తల్లీ, పిల్లాడు క్షేమమేనా? మందుకొని సరిగ్గా టైము కందుకున్నావా?" అని ప్రశ్నలు వేస్తుంటేగానే ఇద్దరం కలసి హాలోకి నడిచి అక్కడున్న కుర్చీల్లో కూర్చున్నాము. ఇహ వీరయ్య-

"ఆఁ అంతా కులాసా, దానికే జబ్బా లేదిప్పుడు. అంతా తగిపోయింది. అంతా క్షేమం. మొత్తంమీద నువ్వు నా మాట నిలబెట్టి నా పరువు దక్కించేవు నీ మేలు మర్చిపోలేను," అంటూ జేబులో చేతులు పెట్టుకున్నాడు.

"ఆఁ దాందేముంది. కష్టాలొచ్చినప్పుడు ఆదుకోకపోతే యిక బంధువులనీ, స్నేహితులనీ బ్రతికుండి ఏం ప్రయోజనం?" అన్నాను.

వీరయ్య తన జేబులోంచి మూడు పది రూపాయల నోట్లు తీసి నా చేతికిస్తూ-"ఇదిగో నీ పైకం, నేను రేపటిలోగా నే తెచ్చి యిస్తానంటే నీవు నా మాట నమ్మి ఉండవుగదూ! ఏంచెయ్యను చెప్పు. అసలు బాగా ఉన్నవాడిని కాకపోతిని, అన్న ప్రకారం సమయానికి అందించడానికి... మా బాస్ ఆయన యివాళో రేపో యిస్తానని ప్రామిస్ చేశాడు. కాని సమయానికందదేమోనని నిన్ను ముందు అడిగేను. నువ్వు సమయానికి యిచ్చేవు. ఉపయోగించుకున్నాను. ఆ పెద్దమనిషి యిందాక నే మా యింటికొచ్చి నాకు ప్రామిస్ చేసిన ముప్ఫై రూపాయలు యిచ్చివెళ్ళేడు. పని అయిపోయిందిగా. వెంటనే నీ డబ్బు నీకిచ్చి అన్న మాట నిలబెట్టుకుందామని పట్టుకొచ్చేను ఊఁ...తీసుకో..." అన్నాడు.

"అరె నీ వెర్రి బంగారంగానూ! ఇంత తొందరేమొచ్చిందిరా? రేపంటే రేపే యివ్వాలా? పరిస్థితి నెమ్మదిగా కుదుటబడిన తిరువాతి యిస్తే పోదూ! మళ్ళీ ఏమవసరమొస్తుందో ఏమో ఉంచుకోలేకపోయావా!" అన్నాను కాని—

"అబ్బే, యింకేం రాదులేరా...తీసుకో చెప్తా......" అని వీరయ్య బలవంతంమీద యిచ్చినమీదట తీసుకోక తప్పిందికాదు. మూడుపదులూ తీసుకున్నాను, నెమ్మదిగా.

"మరి నే వెళ్తొస్తా, నాకు పనుంది..." అని వీరయ్య వెళ్ళిపోతోంటే "ఆగవోయ్" అని బలవంతంచేసి ఉండమనలేకపోయాను. వాడిప్పుడేదో హడావిడిలో ఉన్నాడు, పెళ్ళాం ఆరోగ్యం విషయంలో అని. అటు గడపదాటి వీరయ్య వెళ్ళిపోయాడో లేదో నేను పుట్టెడు ఆశ్చర్యంలో దిగబడిపోయి, పడక్కుర్చీలో కూలబడ్డాను. వీరయ్యకి నా డబ్బు పట్టుకొచ్చియిచ్చిపోయింది అన్నంత అనుమానంలో పడి కొట్టుకున్నాను...... వీరయ్య యిలా చేస్తాడని నేననుకోలేదు. వీరయ్య చెయ్యాల్సిన పనిగాదిది. కాని చేశాడు. అంతమాత్రానవీరయ్యమీద ఇప్పటిదాకా ఉన్న అభిప్రాయాన్ని మార్చుకోలేకపోయాను. వీరయ్య పూర్తిగా మారిపోయాడు. పక్కా నిజాయితీపరుడు, అబద్ధమాడడు. అన్నమాట చెల్లిస్తాడని చెప్పుకోవటం మహా పెద రిస్కు. బోలెడన్ని వెధవ పనులు చేసినవాడు ఎప్పుడో ఒక్క మంచి పని చేశాడంటే లెక్కేమిటి. రేపు మళ్ళా వినే పదిమందిలో అనొచ్చు "ప్రొద్దున్నే డబ్బిప్పిచ్చి సాయంత్రానికే తిరిగి తెచ్చిమ్మన్నాడ్రా ఆ రఘురాం," అని.

నోట్లు మూడు బాగా పరికించి చూశాను. బాగానే ఉన్నాయి; అచ్చం పది రూపాయల నోట్లలాగ. కొంపదీసి మనవాడు కరెన్సీ నోట్లు ముద్ర వేయించడం లేదుగదా అనుకుని నోట్లు బాగా పరిశీలించి అన్నిలక్షణాలు చూసినా నాకేమీ లోటు కనపడటంలేదు. వీరయ్య అంతమాత్రపువాడే కూడా. నిక్షేపంలాంటి

(45-వ పేజీ చూడండి)



రైనా శిరస్సు

—ఫొటో: ఎస్. రామస్వామి.]

గీత భర్త డాక్టరుకు ఫీజు చేతిలో పెడుతున్నప్పుడు డాక్టరు "ఇందులో నేను చేసింది కొద్దిగానే వుంది. మీరు నాకిచ్చే ఫీజులో సగం ప్రమీలగారికికూడా ఇచ్చుకోవాలిందే. సమయానికి ఆవిడగనుక రాకపోతే పరిస్థితులిలా వుండేవేకాదు," అన్నాడు.

ప్రమీల గీత బ్రతికి బట్టకట్టినందుకు భగవంతుడికి మనస్సులో శతధన్యవాదాలర్పించుకున్నది. ప్రమీల తను తెచ్చినదాంట్లో కానీ మిగల్చకుండా అంతా గీత కోసమే ఖర్చు పెట్టేసింది.

కొన్నిరోజులు గడిచాక ప్రమీల గీతభర్త దగ్గరకు వెళ్ళి "అన్నయ్యా! గీతను నాతో పంపించండి! కొద్దిరోజులు విశ్రాంతి తీసుకుని వచ్చేస్తుంది," అంది నెమ్మదిగా.

గీత భర్త మొదట్లో అందు కంగీకరించలేదు.

"ఈ పరిస్థితిలో గీతను కదపటందేనికి? మీరే మరో నాలుగురోజులుండి దాని ఆరోగ్యం చక్కబరిచి వెళ్లాలని మరీ మరీ ప్రార్థిస్తున్నాను."

ప్రమీల కళ్ళనీళ్ళు తుడుచుకుంటూ "నేను తప్పలేవైనా చేసివుంటే వాటికి ఇంకేదైనా శిక్ష విధించు అన్నయ్యా! అంతేగాని గీతను తీసుకువెళ్ళటంలోమాత్రం నాకు అడ్డుచెప్పకు," అంది.

గీత, పాపాయి, ప్రమీల అంతా బయల్దేరి వెళ్ళిపోయారు. ప్రమీల గీతను ప్రత్యేకంగా ఒక గది ఏర్పాటు చేసింది. అందులో అన్ని సదుపాయాలు అమర్చింది. వంటపని నిమిషంలో ముగించుకుని గీత దగరకు వచ్చేసేది. తీరిక వున్నప్పుడు సుధాకర్ గీతదగ్గర కూర్చుని కబురు చెప్పేవాడు.

గీత బాగా కోలుకుంటున్నది......

ప్రమీల పనంతా పూర్తి చేసుకుని గీత దగరకు వచ్చింది. బత్తాయి పళ్ళరసం తీసి గీత కందించింది.

గీత గ్లాసు అంది పుచ్చుకుంటూ "నువ్వు మనిషివి కావు వదినా, దేవతవు" అంది ప్రమీలకేసి నిదానంగా చూసి.

"అవును. మనిషిని కాను. కేవలం పశువును. నాలో మానవత్వం సమయానికి మేల్కొనకపోతే నిన్ను పోగొట్టుకునేదాన్నే" అనుకుని ప్రమీల గాఢంగా నిట్టూర్చింది. "అవును వదినా! నువ్వు నిజంగా దేవతవే. సందేహంలేదు!" అంది గీత మరొక్కసారి బిగరగా. ★

# మోసం గెలిచింది

(29-వ పేజీ తరువాయి)

నా నోట్లు తీసికెళ్లి ఎక్కడివో దొంగ కరెన్సీనోటు తెచ్చి నా కంటగట్టి ఉండవచ్చును. పేచీవస్తే రామ రామ నేనేపాపం ఎరగనంటాడు. ఆ క్షణంనించి నాకీనోటు మార్చెయ్యాలని దీక్ష బయల్దేరింది. ఎక్కడికెళ్ళి మారుద్దాం. పోనీ యీరోజంతా ఎటు దిరిగి చెప నేచెడింది. ఇప్పటికైనా శుభ్రంగా సినిమాకిపోతేసరి. తీరిపోతుంది. నోటు మారటం జరుగుతుంది. లక్షణంగా కాలక్షేపమూ అవుతుంది అని నిర్ణయించుకున్నాను. చూశారా అనుమానమనేది ఎంత దుష్టపు ఆలోచన పైకితెస్తుందో.

టయిమయింది. వెనువెంటనే డ్రస్ చేసుకుని సినిమాకి వెళ్ళేను దగ్గరగావున్న హాలుకి. అక్కడేదో హిందిపిక్చరు. నాకు పిక్చరు అర్థంకాదు హిందిరాదుగనుక. రాకపోతే రాకపోయిరి పోనిద్దూ. మెల్లిగా ఒక పది రూపాయలనోటు బయటికితీసి బుక్కింగ్ లోకి చెయ్యితోసి "ఒకథౌజండీ" అన్నాను. టిక్కెట్టు చేతులోకొచ్చింది. నోటుమారింది. వెనక్కి తిరిగి చూదునుగదా, శంభుదాసు, వైకుంఠం కనిపించారు.

"ఏరోయ్ మీరుకూడా సినిమాకొస్తున్నారా ఏమిటి?...అన్నట్లు మధ్యాహ్నం రాలేదేం?" అన్నాను.

"అదిసరేగాని......వీరయ్యకి, నువ్వు, యివాళ, ఉదయం, పదిగంటలకి ముప్ఫై రూపాయలు యిచ్చావా?" అన్నాడు వైకుంఠం.

"నిజంగా చెప్పు......నువ్వేనా యిచ్చింది......వీరయ్యకి, యీ నువ్వేనా డబ్బిచ్చింది?" అన్నాడు శంభు.

నాగుండె గుభేలుమంది, ఏదో మోసం జరిగేవుంటుందని తోచడంవల్ల.

"అల్లా చూస్తావేరా? వీరయ్యకి డబ్బిచ్చావ్రా అంటుంటే" అని తగులుకున్నాడు వైకుంఠం.

"అవును యిచ్చాను."

"నిన్నేంచెయ్యాలిరా యిప్పుడు?"

"ఏం?"

"వీరయ్యకి నాజన్మలో డబ్బు అప్పివ్వనని నువ్వేగదట్రా మొన్నన్నది, శపథాలతో కూడాను."

"అరె...వాడిపెళ్ళానికి ధనుర్వాతం వొచ్చి ప్రాణం మీదకొచ్చిందని వాడేడుస్తుంటే ఏంచెయ్యమంటావు యివ్వక. అన్నానన్నూ నువ్వు చెప్పినట్టుగూడా యిదివరలో."

"ఎవరికిరా ధనుర్వాతం? ధనుర్వాతం వచ్చింది వీరయ్య పెళ్ళానికి కాదు. వీరయ్యకే. మన్ల మమ్మల్ని ముంచావుగదరా!"

"మీకేమొచ్చిందిప్పుడు——"

"ఏమేమిటి......ఏబ్రాసిపనిచేసి. వాడి మాటలు తెలియవ్రా నీకు. ఏమన్నాడు అసలు నీదగరకొచ్చి?"

అంతా చెప్పేను. వీరయ్య సంగతి వాళ్ళకూడా తెలుసు గనుక వాళ్ళేమీ నవ్వలేదు.

"అసలు సంగతేమిటో చెపుదురూ ముందు" అని వేడుకున్నాను.

"చెప్తాంలే ముందు హాల్లోకిపద. సీట్లు దొరకవు," అని నన్ను నెట్టుకుంటూ లోపలికి గుంజాకెళ్లేరు.

సినిమా మొదలెటడానికి యింకో అయిదు నిముషాలుంది గనుక. వైకుంఠమే మొదలెట్టి చెప్పేడు — ప్రొద్దున్నే వీళ్లిద్దరున్నూ, వీరయ్య కలసి రోడ్డుమీద తారసపడ్డారుట. "డబ్బులు కావాల్సివచ్చాయిరా. రఘురాం దగ్గరికి వెళ్లలనుకుంటున్నాను," అన్నాట్ట వీరయ్య. "వాడు (నేనన్నమాట) నీకు చచ్చినా డబ్బివ్వడు" అన్నారుట వీళ్లిదరూ. "మరి ఎలా...అవసరమాయె ఏదో పాడివేసి కొట్టకొస్తా"నని వీరయ్య ఎగిరేడుట. "నువ్వు నాలికపీక్కున్నా నరేదమ్మిడీ ప్రటాలేవ్. నువ్వు తీసుకురా మేము చెవ్వు తెగోయించుకోపోతే అప్పుడను" అని వీళ్ళద్దరూట. "ఏమిరోయ్ వీరయ్యంటే మీకు అవి నటులేడే. సాధించుకొస్తేనే ఒప్పుకోండి" అని వీరయ్య. ఇలాగే పందెంఅంటే పందెం అని పంతాలు రెచ్చిపోయేదాకా వచ్చి "నేను తీసుకురాలేకపోతే వీరయ్య నేగా" దని వీరయ్య పట్టుబట్టేడుట.

"అయితే ఒక్కషరతు. మనమిలా అనుకున్నామని రఘురాందగ్గర చెప్పకు. మామూలుగా నీఆచారంప్రకారం బొంకి పట్టుకురా చూద్దాం' అని ఏవో పందేలుకూడా వేసుకుని అక్కడనుంచి ఎవరిపోవన వాళ్ళు విడిపోయేరుట. సాయంత్రం నాలుగయేసరికి నాదగ్గరనుంచి పట్టికెళ్ళిన ముప్ఫై వీళ్ళకి చూపించి వెళ్ళమొహం మాడగొట్టేడుట. "కావలిసే రఘుని కనుక్కోండిపోయి—— ఏరోయ్ వీరయ్యగాడంటే మీకేమి తెలిసినట్టులేదు. మనకు డబ్బే పుటన్రా" అని గడమాయించి వీరయ్య చెక్కేడుట.

వైకుంఠం యిలా చెప్పేసరికి నాకు వీరయ్యమీద అసహ్యంవేసింది. వాడి అఘాయిత్యానికి ఆశ్చర్యంకలిగింది. ఇంతలో చటుక్కున ఒక్కవిషయం స్ఫురించింది.

జేబులోని మిగతా రెండుపదిరూపాయల నోటు తీసి చూశాను. అవి నేనిచ్చినవే. ఊసుపోక నిన్న పెన్‌తో వాటిమీద వేసిన మాతమ్ముడి పరీక్షనెంబరు వాటిమీద ఉండనే ఉంది! ★


## కల్లికోట కాలేజి లాటరి

టిక్కెట్టు 1 కి 1-15 న. పై. పోస్టేజితో
ఘన ప్రయిజు రు. 55,000
ముగింపు: 2-2-59 * కలుపు: 23-2-59
కలుపునకు స్వయముగా వెళ్ళుచున్నాను.
నేడె మీ టిక్కెట్లకు M. O. పంపండి.
బొగ్గవరపు సోమేశ్వరరావు, కాకినాడ.